# మహిళలు ఆర్థికంగా ఎదగాలి..


మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో బాజీపాయ్

ఉట్నూర్, డిసెంబర్ 7 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో బాజీపాయ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మహిళలకు చేయూత నిచ్చేందుకు, ఉచిత శిక్షణ ఇస్తున్నారని, మహిళలు ముందుకు రావాల న్నారు. అనంతరం 25 మంది శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో నాక్ ఏడీ నాగేంద్రం, లేబర్ ఆఫీసర్ జూనియర్ అసిస్టెంట్ గంగన్న, సామాజిక కార్యకర్త అష్వద్, ఇన్‌స్ట్రక్టర్ నిక్మత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్‌వీ ఆర్ఆర్ వరప్రసాద్

# పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్‌వీ ఆర్ఆర్ వరప్రసాద్

ఎదులాపురం, డిసెంబర్ 7 : ఈ నెల 30 తేదీన నిర్వహించే జాతీయ లోక్ ఆదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కరించే దిశగా పోలీసు అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్‌వీ ఆర్ఆర్ వర ప్రసాద్ సూచించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కోర్టు సమావేశ మందిరంలో జిల్లా న్యాయ మూర్తులు, ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డితో కలిసి పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను డీఎల్ఎస్ఏ ద్వారా పరి ష్కరించుకోవాలన్నారు. ఒకసారి లోక్ ఆదాలత్ లో పరిష్కారమైన కేసులు పై కోర్టులో అప్పీల్ చేయ డానికి వీలు ఉండదని పేర్కొన్నారు. కక్షిదా రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. జిల్లా న్యాయమూర్తులు పీ శివరాం ప్రసాద్, క్షమాదేశ్ పాండే, ప్రమీలజైన్, తులసీ దుర్గారాణి, డీఎస్పీలు సీహెచ్.నరేందర్, సీహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


గ్యాస్ కేవైసీ కోసం వేచి ఉన్న ప్రజలు

# గ్యాస్ కేవైసీకి బారులు

ఉట్నూర్, డిసెంబర్ 7 : మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ వినియోగ దారులు ఈ కేవైసీ చేసుకునేందుకు బారులు తీరారు. గురువారం స్థానిక భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అందాలంటే ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ప్రజలు గ్యాస్ పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాకేశ్, వినోద్ ఉన్నారు.

# వివాహానికి హాజరైన జాన్సన్ నాయక్


వివాహానికి హాజరైన జాన్సన్ నాయక్

దస్తురాబాద్, డిసెంబర్ 7 : మండలంలోని రేవోజీపేట గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడికె ఐలయ్య యాదవ్ కూతురి వివాహం స్వగృహం వద్ద గురువారం జరిగింది. కాగా దీనికి బీఆర్ఎస్ నేత భుక్యా జాన్సన్ నాయక్ హాజరై,వధు వరులను ఆశీర్వదించారు. కాగా అక్కడే నాయకులు, కార్యకర్తల తో కాసేపు మాట్లాడారు. ఆయన వెంట మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కడెం, డిసెంబర్ 7 : మండలంలోని లింగాపూర్ జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లింగాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వామన్ రావు, అలాగే పదోన్నతిపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణను గురువారం లింగాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు వారికి శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు భీమలింగం, ప్రతాప్‌సింగ్, కూచన్‌పెల్లి శ్రీనివాస్, బొమ్మిడి మహేశ్వర్, వినయ్‌కుమార్, వనిత, కావ్య, తదితరులు పాల్గొన్నారు.


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కాంప్లెక్స్ ఉపాధ్యాయులు

# ప్రతి మొక్కనూ సంరక్షించాలి


పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న ఎంపీవో

పెంబి, డిసెంబర్ 7 : హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు పేర్కొన్నారు. గురువారం శెట్‌పల్లి, జంగన్‌గూడ, యాపల్‌గూడ గ్రామాల్లో పర్యటించి పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్లు, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి పోటీలు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 7 : నిర్మల్ జిల్లా పాఠశాలల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 8న ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడ్తాల్‌లో అండర్ 14, 17 టెన్నీ కాయిట్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వైవీ రమణారావు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు సంబంధిత ప్రధానోపాధ్యాయుల సంతకంతో కూడిన నాలుగు ఎలిజిబిలిటీ ఫాం, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు సమర్పించాలని, మరిన్ని వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయురాలు మంగ్గారపు వెన్నెల సెల్ నంబర్ 9908963333లో సంప్రదించాలని పేర్కొన్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా జట్లు ఉదయం 10 గంటల లోగా రిపోర్టు చేయాలని తెలిపారు.

# నేడు డయల్ యువర్ డీఎం

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 7 : నిర్మల్ ఆర్టీసీ డిపో పరిధిలో శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం ఫోన్ ఇన్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు డీఎం ప్రతిమా రెడ్డి తెలిపారు. డిపో పరిధిలోని ప్రయాణికులకు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలు బస్సు సమయంలో మార్పులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా డిపో మేనేజర్ సెల్ 9959226003కి ఫోన్ చేయాలని సూచించారు.

# మందపల్లి కేజీబీవీని సందర్శించిన ప్యానెల్ టీం


మందపల్లిలో కేజీబీవీని సందర్శించిన ప్యానెల్ టీం

పెంబి, డిసెంబర్ 7: మందపల్లి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ప్యానెల్ టీం సభ్యులు సందర్శించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని, విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్యానెల్ టీం సభ్యుడు హెచ్ఎం రాంచందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్వో వీణా, తదితరులు పాల్గొన్నారు.


యువకులకు క్రీడా సామగ్రి అందిస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు

# యువత క్రీడల్లో రాణించాలి

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 7 : యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ పంద్ర జైవంత్ రావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన 4 క్రికెట్, 16 వాలీబాల్, నెట్ క్రీడా సామగ్రిని యువకులకు అందించారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ఎదగాలని సూచించారు. క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 7 : నిర్మల్ మున్సిపల్ పరిధిలోని 74 మంది కార్మికులకు గురువారం సెంటర్ ఫర్ ఎన్విరాల్‌మెంట్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ, గ్రీన్ వర్కర్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ సహకారంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రాంనగర్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శ్వేత, సూపర్‌వైజర్ మతిన్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు అందించారు. కార్యక్రమంలో పీహెచ్‌వో రమణ, జన, లక్ష్మీ, స్వరూప, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదెల మృతి

లక్ష్మణచాంద, డిసెంబర్ 7 : విద్యుత్ ప్రసరిస్తున్న వైర్లు తెగిపడిపోవడంతో రెండు గేదెలు, ఒక కుక్క మరణించిన సంఘటన గురువారం మండల కేంద్రంలో సంభవించింది. బాధిత కుటుంబసలు అనుముల ఎల్లన్న, అక్క మహేందర్, బొజ్జ అజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో విద్యుత్ వైరు తెగి పడిపోయింది. ఆ సమయంలో అటుగా వెళ్లిన రెండు గేదెలు, బొజ్జ అజయ్‌కు చెందిన పెంపుడు కుక్క మరణించింది. మరణించిన ఒక్కో గేదె విలువ రూ. 80 వేలు, పెంపుడు కుక్క విలువ రూ. 20 వేల వరకు ఉంటున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం తమకు సహాయం చేసి ఆదుకోవాలని వారు కోరారు.